క్లుప్తంగా

పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ



విత్తనాలు పంపిణీ చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు

తల్లాడ: మండలంలోని గంగదేవిపాడు సొసైటీలో పచ్చి రొట్ట విత్తనాలను డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు వీరభద్రరావు, నూతనకల్ సర్పంచ్ శ్రీనివాసరావు, నాయుడు శ్రీనివాసరావు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

కొణిజర్ల: మండలంలోని విశ్వకర్మ కులస్తులందరికీ ప్రభుత్వం అందజేస్తున్న రూ.లక్ష రుణ సదుపాయాన్ని వర్తింపజేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌కు వినతిపత్రం అందించారు. అదే విధంగా సొంత ఇళ్లు లేని వారికి ప్రభుత్వం ఇచ్చే గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలన్నారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణాచారి, సైదాచారి, దామోదరాచారి, విష్ణుమాచారి, రామకోటయ్యాచారి పాల్గొన్నారు.

4న దశాబ్ది ఉత్సవాల ర్యాలీ

వైరా: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 4వ తేదీన వైరా పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో ద్విచక్రవాహనాలు, పెట్రోలింగ్, పోలీస్ వాహనాలతో సురక్ష దినోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు వైరా ఏసీపీ ఎం.ఏ.రహమాన్ తెలిపారు. ఈ ర్యాలీ 4వ తేదీ ఉదయం 10 గంటలకు వైరా రింగ్ రోడ్డు సెంటర్ వద్ద మొదలు కానుండగా,ఇండోర్ స్టేడియంలో సభ జరుగుతుందని పేర్కొన్నారు.

ఏం సాధించారని సంబురాలు ?



మాట్లాడుతున్న అర్జున్‌రావు

వైరా: తెలంగాణ ఏర్పడిన పదేళ్లలో ఏం సాధించారని సంబురాలు జరుపుకుంటున్నారు అని సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకుడు కంకణాల అర్జున్‌రావు అన్నారు. శుక్రవారం వైరాలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ పోరాట వీరులను అవమాన పరచడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు అప్పారావు, సీతారాములు, సోములు పాల్గొన్నారు.

నేడు రైతు దినోత్సవ వేడుకలు

తల్లాడ: మండలంలోని ఎనిమిది రైతు వేదికల్లో శనివారం రైతు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎండి.తాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. తల్లాడ, మల్లారం, అన్నారుగూడెం, బిల్లుపాడు, నూతనకల్, మిట్టపల్లి, రామానుజవరం, కుర్నవల్లి రైతు వేదికల్లో ఉదయం 9 గంటలకు వేడుకలు ప్రారంభమౌతాయనీ, ప్రజా ప్రతినిదులు, రైతు బంధు సమితి సభ్యులు, అనుబంధ శాఖలు, ఆత్మ డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రైతు వేదికల పరిశీలన



వేదికను పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఎంపీఓ

ముదిగొండ: మండలంలోని వల్లబి, బాణాపురం, వనంవారికిష్టాపురం, పమ్మి, చిరుమర్రి గ్రామాల్లో ఎంపీడీఓ శ్రీనివాసరావు శుక్రవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని రైతు వేదికలలో నిర్వహించే దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ సూర్యనారాయణ పాల్గొన్నారు.

బడిబాటను జయప్రదం చేయండి

కొణిజర్ల/చింతకాని: నేటి నుంచి మండలంలో నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల విద్యాధికారి మోదుగు శ్యాంసన్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఈ నెల 3 నుంచి 17 వరకు నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 9వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు.



వైరా: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్



సత్తుపల్లి: అమరుల స్తూపానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేష్



బోనకల్: అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న అధికారులు



ఎర్రుపాలెంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శిరీష

నూరేళ్ల అభివృద్ధి సాధించాం

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

కొత్త రాష్ట్రంగా అవతరించిన తెలంగాణలో పదేళ్లలో నూరేళ్ల అభివృద్ధిని సాకారం చేసుకున్నామని పలువురు నాయకులు తెలిపారు. ఆయా మండలాల్లోని మండల పరిషత్ కార్యాలయాలు, తహసీల్‌లు, పలు పాఠశాలలు, రైతువేదికలు, గ్రామ పంచాయతీలలో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాలలో పలువురు వక్తలు మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల సకల్పంతో నేడు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని, కేసీఆర్ దీక్షాదక్షతతో మన రాష్ట్రం ముందడుగు వేస్తుందన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: గంగారం పోలీస్ బెటాలియన్‌లో..



ఏన్కూరు: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఖాసీం



తల్లాడ: మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు



మధిర: విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో..



వైరారూరల్: గన్నవరం జెడ్పీహెచ్ఎస్‌లో.. జెండాకు వందనం చేస్తున్న దృశ్యం



చింతకాని: తహసీల్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ మంగీలాల్



వేంసూరు: తహసీల్దార్ కార్యాలయంలో..



కారేపల్లిలో..



పెనుబల్లిలో.. తహసీల్దార్ రమాదేవి



కొణిజర్లలో..



కల్లూరు ఆర్డీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ



కల్లూరురూరల్: కల్లూరు కార్యాలయం ఎదుట..



వైరా: మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ సూతకాని జైపాల్



ముదిగొండ: సొసైటీ కార్యాలయంలో..

సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

సత్తుపల్లి: తెలంగాణ ఆవిర్భావించి పదేళ్లు పూర్తి అయిన సందర్భంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొటూరి మానవతారాయ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ వేర్వేరుగా పాలాభిషేకం చేశారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. డాక్టర్ మట్టా దయానంద్ సిద్ధారంరోడ్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు కాంగ్రెస్ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కొటూరుమానవతారాయ్ బస్టాండ్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహించి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమాలలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్‌రాజు, శివవేణు, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాదె చెన్నారావు, ఎండి కమల్‌పాషా, నారాయణవరపు శ్రీనివాసరావు, రావి నాగేశ్వరరావు, ఐ.కృష్ణ, గాదిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైరాలో...



సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

వైరా: వైరా పట్టణంలో తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ధరావత్ రామ్మూర్తినాయక్, టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావులు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుంపటి నగేష్, ఎండీ ముస్తాఫా, నాగరాజు, సంతోష్, భాస్కర్, వీరబాబు, కాంతయ్య, రంగారావు, రాముడు, నాగేశ్వరరావు, రవికుమార్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: కొణిజర్లలోని కాంగ్రెస్ కార్యాలయంలో సర్పంచ్ సూరంపల్లి రామారావు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ స్వర్ణలత, ఉప సర్పంచ్ అంజమ్మ, సొసైటీ వైస్ చైర్మన్ రమేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: మండలకేంద్రంలో తెలంగాణ ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి వెంకటేశ్వర్లు, కన్నెబోయిన గోపి, మడుపల్లి భాస్కర్, బందెల నాగార్జున్, కొప్పుల గోవిందరావు, షేక్ అబ్దుల్ మజీద్, పర్చగాని వీరకుమారి, ఎంపీటీసీ సభ్యులు ఓర్సు వీరభద్రం, బొర్రా ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

బోనకల్: మండలంంలోని నారాయణపురం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. జెడ్పీ నిధులు రూ.15 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్లను నిర్మించనున్నారు. అనంతరం గ్రామంలో ఉన్నటువంటి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసరావుకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లికార్జున్‌రావు, కార్యదర్శి నాగేశ్వరరావు, కొండా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రవికుమార్‌కి నివాళి..

చింతకాని: మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య సోదరుడు రవికుమార్ మృతదేహాన్ని శుక్రవారం జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ సందర్శించి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నాగయ్య, ఉపసర్పంచ్ రామచంద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'సబ్సిడీ'పై పాడి రైతులకు అవగాహన

కల్లూరురూరల్: మండలంలోని వెన్నవెల్లిలో పాడి రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. రైతులకు ఆరోగ్యబీమా, గేదెలకు భీమా, పాలు పితుకు యంత్రాలు లాంటి సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సత్యనారాయణ, సూపర్‌వైజర్ సాంబశివమూర్తి, రూట్ సూపర్‌వైజర్ ప్రసాద్, వేతన కార్యదర్శి శేషయ్య, పాడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న చైర్మన్ ఆంజనేయులు

పోరాటాలను ఉధృతం చేయాలి



మాట్లాడుతున్న వీరభద్రం

కొణిజర్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్యా వీరభద్రం అన్నారు. మండలంలోని లక్ష్మీపురం సీపీఎం వైరా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం తోట నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోడు భూములు సాగు చేస్తున్న వారందరికీ ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలన్నారు. దశాబ్ది ఉత్సవాలలో ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, రామారావు, రాములు, ప్రసాద్, శ్రీనివాసరావు, హరిచంద్, లెనిన్, రవి, నరసింహారావు, రామయ్య పాల్గొన్నారు.

తాగునీటి బోరు ప్రారంభం

బోనకల్: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో జీటీట్రిబుల్‌ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటి బోరును సర్పంచ్ జెర్రిపోతుల రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో మంచినీటి ఎద్దడిని అదిగమించేందుకు ఈ బోరు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సొంత ఖర్చులతో దళిత కాలనీలో బోరు వేసిన స్వచ్ఛంద సంస్థ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎర్నెస్ట్‌పాల్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

టీఎల్ పేటలో బోనాల వేడుకలు



గ్రామదేవతలకు బోనాలు సమర్పిస్తున్న దృశ్యం

ఏన్కూరు: మండలంలోని తూతకలింగన్నపేటలో శుక్రవారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతల విగ్రహాలు ప్రతిష్ఠించి ఐదు రోజులు పూర్తి అయిన సందర్భంగా మహిళలు ఊరేగింపుగా గ్రామదేవతలకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

హిందూ సామ్రాజ్య స్థాపన వేడుకలు

వేంసూరు: హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషక్తుడైన జ్యేష్ఠ త్రయోదశిని పురస్కరించుకుని మర్లపాడు ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం హిందూ సామ్రాజ్య స్థాపన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మర్లపాడు రింగ్ సెంటర్‌లో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాస్కర్ల వీరంరాజు, భీమిరెడ్డి సోమిరెడ్డి, త్రినాద్, సాయి, పవన్, ప్రవీణ్, చెన్న, రాధకృష్ణ, కృష్ణారావు పాల్గొన్నారు.

మధిర నియోజకవర్గంలో ఎర్రజెండా ఎగరాలి

ఎర్రుపాలెం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో ఎర్రజెండా ఎగురవేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీని రాష్ట్రంలోకి రాకుండా నివారించాలంటే కమ్యూనిస్టులతోనే సాధ్యమవుతుందన్నారు. దేశంలో ప్రధాని మోదీ రాచరిక పాలన సాగిస్తున్నారని, మోదీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. మతతత్వ బీజేపీ పోకడలకు అడ్డుకట్ట వేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, నాయకులు సగ్గుర్తి సంజీవరావు, నల్లమోతు హనుమంతరావు, తోట సాంబశివరావు, షేక్ నాగుల్ మీరా, రామిశెట్టి సురేష్, నాగులవంచ వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పొన్నం వెంకటేశ్వరరావు

మృతుల కుటుంబాలకు పొంగులేటి పరామర్శ

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో మృతుల కుటుంబాలను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సుంకర నరసింహారావు, 108 అంబులెన్స్ డ్రైవర్ బెజవాడ కృష్ణ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ విజయ్‌బాబు, నాయకులు సుధాకర్, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, నరసింహారావు, లక్ష్మీరెడ్డి, రమేష్, శ్రీనివాసరావు, యాకూబ్‌పాషా, మురళి పాల్గొన్నారు.

టీవీచౌదరి సేవలు చిరస్మరణీయం

కొణిజర్ల: తెలంగాణ సాధనకు పోరాడిన కమ్యూనిస్టు టీవీచౌదరి సేవలు చిరస్మరణీయమని సీపీఐ జిల్లా నాయకులు యర్రా బాబు, దొండపాటి రమేష్ తెలిపారు. శుక్రవారం కొణిజర్ల, తనికెళ్ల గ్రామ సీపీఐ శాఖల ఆధ్వర్యంలో టీవీచౌదరి వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌదరి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, పుల్లయ్య, వెంకయ్య, బాబు, రాంబాబు, రజాక్, రామారావు, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూసర్వేను అడ్డుకున్న గ్రామస్తులు

పెనుబల్లి : మండలంలోని మండాలపాడు ఎస్సీ కాలనీలో భూసర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులను ఆ గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామంలోని సర్వే నంబర్ 103లో ఎకరం 6 కుంటల భూమి ఖాళీగా ఉందని చెప్పి సర్వేయర్ ఆ భూమిని కొలుస్తుండటంతో గ్రామస్తులు అడ్డుకొని ఆ భూమిని 37 సంవత్సరాల క్రితం ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని, ఇప్పుడు లాక్కుంటున్నారని తెలిపారు. వీరికి సీపీఎం నాయకులు చలమాల విఠల్‌రావు, గాయం తిరుపతిరావులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు తడికమళ్ల రామకృష్ణ, కండె సత్యం, శ్రీను, ఏసోబు, ఆదాం, హైమావతి, మధు తదితరులు పాల్గొన్నారు.



సర్వేను అడ్డుకుంటున్న గ్రామస్తులు